# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 67    ప్రకాశం, శనివారం    06-12-2025    పేజిలు : 4    వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మీఆలోచనలు సమాజానికి ఉపయోగపడాలి



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా...గోలు సబర్బన్: నేటి యువత ఆలోచనలు, మేధోసంపత్తి సమాజంలో నెలకొన్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రిపుల్ ఐటీ, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో గురువారం నిర్వహించిన ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డీవీఆర్ మూర్తి, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రవితేజ, సీపీడీసీఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వరరావు, ట్రిపుల్ ఐటీ కళాశాల విద్యార్థులు, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంగోలు మెట్రో: అపర చాణిక్యుడిగా పేరు పొందిన

స్వర్గీయ కొణిజేటి రోశయ్య మన జిల్లా ప్రకాశం జిల్లా వాసి కావడం మన అదృష్టమని ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం ఒంగోలు ఆర్టీసీ డిపో వద్ద గల ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యాలయం, వాసవీ భవన్లో కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా, తమిళనాడు గవర్నర్గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి పేరు తెచ్చారని కొనియాడారు. అంతకుముందు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యక్కల తులసిరావు, మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముప్పల శ్రీనివాసులు, కొల్లిపర్ల సురేష్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు తాతా గుప్తా, జలదంకి కృష్ణారావు, శ్రీనివాసరావు, దుద్దు రంగనాయకులు జెమినీ నాగేశ్వరరావు, అచ్యుత సత్యం తదితరులు పాల్గొన్నారు....

## ప్రమాదంలో శ్రీశైలం డ్యామ్



క్రైమ్ కౌంటర్ న్యూస్.....డ్యామ్ దిగువన ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన భారీ రంధ్రం ప్రమాదకరంగా మారిందని నిపుణుల కమిటీ ఆందోళన

కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం డ్యామ్ వద్ద అండర్ వాటర్ పరిశీలనలు చేసి, ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన రంధ్రం డ్యామ్ పునాదుల కంటే ఎక్కువ లోతుకు విస్తరించిందని తెలిపిన నిపుణుల కమిటీ ఈ రంధ్రం 35%–%45 మీటర్లు ఉందని, అప్రాన్ వద్ద మొదలయ్యి 150 మీటర్ల మేర, డ్యామ్ వైపు 14%–%15 మీటర్లు విస్తరించిందని నిపుణుల కమిటీ నివేదికలో వెల్లడి

డ్యామ్ భద్రత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించిన నిపుణుల కమిటీ.....

## ప్రకాశం జిల్లాలో భూకంపం.. రోడ్లపైకి జనం పరుగులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా.... ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పొదిలిలో ఆం మరోసారి స్వల్ప భూప్రకంపనలు నమోదయ్యాయి. ఈరోజు ( డిసెంబర్ 5, 2025 ) తెల్లవారుజామున 3.14 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

అకస్మాత్తుగా భూమి కొన్ని సెకన్లు కంపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.


అయితే కొద్దిసేపటికే భూకంపనాలు ఆగడంతో పొదిలివాసులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. అంతే కాకుండా ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేశారు. భూకంప తీవ్రత, కారణాలు తెలియజేయడానికి భౌగోళిక నిపుణులకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది. అవసరమైతే ప్రాంతాన్ని మరింత లోతుగా పరిశీలించేందుకు సర్వే చేయాలని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది. స్థానికులు ఎటువంటి పుకార్లను నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మే 6న కూడా ఇదే ప్రాంతంలో భూకంపం..

కాగా పొదిలిలో భూకంపం రావడం ఇది మొదటిసారి కాదు. గత మే 6న ఉదయం 9.54 గంటలకు కూడా ఇదే ప్రాంతంలో స్వల్ప భూప్రకంపనలు నమోదయ్యాయి. ఆ సమయంలో కూడా భూమి దాదాపు ఐదు సెకన్ల పాటు కంపించినట్లు స్థానికులు గుర్తు చేసుకున్నారు. కొత్తూరు బ్యాంకు కాలనీ, రాజు ఆసుపత్రి వీధి, ఇస్లాంపేట వంటి ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఆ రోజు కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు.

ఇక సుమారు ఏడు నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూకంప అనుభవం రావడంతో పొదిలి ప్రాంత ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వరుస భూప్రకంపనలు రావడానికి కారణాలు ఏమిటో తెలియక ప్రజలు మరింత అయోమయానికి గురవుతున్నారు. ఈ ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేశారు. భూకంప తీవ్రత, కారణాలు తెలియజేయడానికి భౌగోళిక నిపుణులకు సమాచారం పంపినట్టు తెలుస్తోంది. అవసరమైతే ప్రాంతాన్ని మరింత లోతుగా పరిశీలించేందుకు సర్వే చేయాలని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది. స్థానికులు ఎటువంటి పుకార్లను నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మే 6న కూడా ఇదే ప్రాంతంలో భూకంపం..




కాగా పొదిలిలో భూకంపం రావడం ఇది మొదటిసారి కాదు. గత మే 6న ఉదయం 9.54 గంటలకు కూడా ఇదే ప్రాంతంలో స్వల్ప భూప్రకంపనలు నమోదయ్యాయి. ఆ సమయంలో కూడా భూమి దాదాపు ఐదు సెకన్ల పాటు కంపించినట్లు స్థానికులు గుర్తు చేసుకున్నారు. కొత్తూరు బ్యాంకు కాలనీ, రాజు ఆసుపత్రి వీధి, ఇస్లాంపేట వంటి ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఆ రోజు కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు.

ఇక సుమారు ఏడు నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూకంప అనుభవం రావడంతో పొదిలి ప్రాంత ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వరుస భూప్రకంపనలు రావడానికి కారణాలు ఏమిటో తెలియక ప్రజలు మరింత అయోమయానికి గురవుతున్నారు. ఈ ప్రాంతంలో భూకంపాలకు దారితీసే భూగర్భ మార్పులు జరుగుతున్నాయా? లేకపోతే భూగర్భ జలాల మార్పుల కారణమా? అనే దానిపై నిపుణుల నుండి క్లారిటీ రావాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజలకు సూచనలు..


భూకంపాలు వచ్చినప్పుడు ఇళ్లలో పెద్ద అల్మారాలు, నీళ్లు నిండిన డ్రములు, ఫ్రిజ్ వంటి వస్తువులకు దూరంగా ఉండాలి

బయటకు వచ్చే మార్గాలు అడ్డం లేకుండా చూసుకోవాలి

భూకంప సమయంలో లిఫ్టు ఉపయోగించకూడదు

పిల్లలు, వృద్ధులను సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లాలి......

## పాఠశాల లలో ఫీజులు చెల్లింపుకు డిజిటల్ (యుపిఐ) వినియోగం పై మాగుంట ప్రశ్న



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,దేశం ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇతర మాదమాల మాదిరి పాఠశాలలలో ఫీజులు చెల్లించడానికి (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థ వాడకం, ఈ వ్యవస్థ క్రింద నమోదయిన పాఠశాలలు, ప్రభుత్వానికి వచ్చిన ఫీజులు, ఉపాధ్యాయులకు శిక్షణ, వ్యవస్థ వినియోగం పెంపు చర్యలను గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయక మంత్రి, జయంత్ చౌధరీ సమాధానమిస్తూ %–%అన్ని ఆర్థిక లావాదేవీల డిజిటల్ చెల్లింపులకు వినియోగించే వివిధ రకాల ఎలక్ట్రానిక్ మాధ్యమాలను మాదిరిగానే పాఠశాలలలో ఫీజులు చెల్లించడానికి ఉపయోగపడే (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థను ప్రభుత్వం గట్టిగా మద్దతు ఇస్తుందని, విధ్య రాష్ట్రాలకు పరిదిలోనివని, ఫీజు వసూలు పద్ధతులు, పాఠశాలలలో డిజిటల్ చెల్లింపులు తదితర విషయాలు రాష్ట్రాలు చూస్తాయని తెలిపారు.

అన్ని పాఠశాలలలో అన్ని ఫీజులు వసూలుకు (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థకు సంబంధించి పరిశీలన, డిజిటల్ పద్దతులు తదితర అన్ని విషయాలకు సంబంధించి రాష్ట్రాలకు అన్ని సలహాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇస్తుందని ఆయన తెలియజేశారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0 (తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం)



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0 (తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం) శుక్రవారం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) ఎం.నరసింహమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి కూలంకషంగా చర్చించారు.ల్యాబ్‌ల ప్రదర్శన విద్యార్థుల పురోగతి: ల్యాబ్‌ల ఎగ్జిబిషన్: పాఠశాలలోని అత్యాధునికమైన స్టెమ్ ల్యాబ్, ఒకేషనల్ ల్యాబ్, అటల్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్ పీఎస్ ల్యాబ్‌ల నిర్వహణ, పనితీరును తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. వీటి వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ల్యాబ్‌ల ఎగ్జిబిషన్‌ను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు.క్రీడలలో ప్రతిభ: క్రీడలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం గురించి హెచ్ఎం గర్వంగా తెలియజేశారు.

ఎన్సీసీ చేరిక: ఎన్సీసీలో విద్యార్థులు చేరడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు ఎన్సిసి ఆఫీసర్ యు సుబ్రమణ్యం తెలియజేశారు

హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్: తరగతి ఉపాధ్యాయులు తమ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి, విద్యార్థి పురోగతిని తెలిపే హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్సను చూపించడం ద్వారా విద్యార్థుల పొందిన మార్కులు పాఠశాలకు హాజరైన పని దినములు వారి విద్యాభ్యాసంలో తల్లిదండ్రుల పాత్ర ఆవశ్యకతను తెలియజేశారు.తల్లిదండ్రుల భాగస్వామ్యంపై ప్రధానోపాధ్యాయుల సూచన: పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు జ్ఞానబోధ చేయడంతో పాటు, తల్లిదండ్రులు సైతం ఇంటి వద్ద విద్యార్థులను చదివించడం, వారిని గురించి పట్టించుకోవడం, కొంత సమయాన్ని కేటాయించడం చేయాలని విజ్ఞప్తి చేశారు.

, ప్రతిరోజూ విద్యార్థులను బడికి పంపేలా చూడాలని, ఏ రోజు చెప్పిన పాఠ్యాంశాలు ఆ రోజు సాయంత్రమే చదువుకునేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థి పురోగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత అవసరమని నొక్కి చెప్పారు.సహకారం: ఈ కార్యక్రమాన్ని ఎన్సీసీ విద్యార్థులు పూర్తి సహకారం అందించి, పాఠశాలలో జరిగిన అన్ని కార్యక్రమాలను క్రమశిక్షణతో జరిగేలా తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య , స్టాఫ్ సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు ,ఎస్ఎంసీ చైర్మన్ కే నాగలక్ష్మి , సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. చివరగా, కే. రాంబాబు ఓట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు. మధ్యాహ్నం 12:45 తర్వాత విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు.

# పత్తాలేని పంచాయతీ సిబ్బంది

## వ్యాధులు బారిన ప్రజలు



పెద పవని బజార్ లోముురుగు నీటిలో రాకపోకలు ఎలా/



గుండ్ల పాలెంలో ఓవీధి ,చెరువా

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** డివిజన్ పరిధిలోని కందుకూరు, వలేటి వారిపాలెం,లింగసముద్రం ,గుడ్లూరు, ఉలవపాడు మండలాలలోని ఆయా గ్రామాలలో ఉన్న గ్రామాల%శ్రీశీ% కొద్దిపాటి వర్షానికి రోడ్లు చిత్తడిమయం అవుతున్నాయి. దీంతో రాకపోకలను చేయాలంటే ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైందన్న డెంగ్యూ, టైపాయిడ్, తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. రోడ్ల, చెరువుల అనే సందేహము కలుగుతుందని పలువురు పేర్కొన్నారు. ఆరోగ్య, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది జాడ లేదని ప్రజలు నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయా గ్రామాలలో జ్వరాలు, వాంతులు, విరోచనాల బారిన పడి ప్రైవేటు వైద్య శాలలలో ఆయా వ్యాధులకు పరీక్షలు, మందులు , తదితర వాటికి వేలాది రూపాయలను ఖర్చు అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలను చేపట్టి ప్రజలు రాకపోకలు చేసే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# చదువు.. బలమైన ఆయుధం



చిలకలూరిపేట, డిసెంబరు 5 'చదువు మీ భవిష్యత్‌ను మార్చేస్తుంది. చదువు చాలా బలమైన ఆయుధం. లక్ష మంది మెదళ్లను కదిలించే శక్తిని చదువు ఇస్తుంది. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ నిర్దేశకులు..' ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్స్ మీట్(పీటీఎం)లో ఆయన ప్రసంగించారు. పిల్లలను ఉదయించే సూర్యులుగా అభివర్ణించారు. ఏ మీడియంలో చదువుకున్నా సృజనాత్మకత పెంపొందించుకోవాలని.. ఇది సాధించాలంటే చాలా విభిన్నంగా విద్య నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా దేహ, మానసిక దారుఢ్యం ఉండాలన్నారు. మానసిక దారుఢ్యం సాధించేందుకు పుస్తకాలు ఎక్కువగా చదవాలని చెప్పారు. చదువైపోయాక ఏదో ఒక ఉద్యోగం చేద్దాం అనుకోవద్దని సూచించారు. విద్యార్థులపై ప్రతి రాజకీయ నాయకుడు, ప్రతి అధికారికీ బాధ్యత ఉండాలన్నారు. పవన్ ఇంకా ఏమన్నారంటే..

దేశ భవిష్యత్ కోసం తీర్చిదిద్దాలి..

టీచర్.. విద్యార్థుల్లో ఒక్కొక్కరిపై ఒక్కో ప్రభావం చూపిస్తారు. విద్యార్థులను ఉద్యోగం కోసం కాకుండా దేశ భవిష్యత్ కోసం తీర్చిదిద్దాలి. ప్రతి బిడ్డలో అద్భుతమైన శక్తి ఉంటుంది. తల్లిదండ్రులూ.. మంచి మాటలు చెప్పండి. పొద్దున లేస్తే బూతులు తిట్టే వ్యక్తులకు దూరంగా ఉంచండి. పిల్లలూ టీవీలు చూడకండి. సినిమా

3లో

# భక్తుల ఇరుముడి యాత్ర



**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ,** కార్తీకమాసం ప్రారంభంలో హనుమత్ దీక్షలు స్వీకరించి మండల కాలం భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో దీక్షను ఆచరించి ఈ నెల 3వ తేదీన హనుమద్ వ్రతం జరుపుకొని గుడ్లూరు మిట్టపాలెంలో వున్న వేణుగోపాల స్వామి ఆలయ సన్నిధిలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద గురుస్వామి ఎయిర్టెల్ చిన్న స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని జాపాలికి బయలుదేరివెళ్ళేరు.ఈ సందర్భంగా భక్తులతో దీక్షాపరుల బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. ఆ తదుపరి మేళా తాళాలతో గుడ్లూరు గ్రామ వీధులలో జైశ్రీరామ్ నినాదాలతో ఇరుముడి యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు దీక్షాపరుల ఇరుముడి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమద్ దీక్షాపరులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో హనుమద్ దీక్షాపరులు దీక్షాపరుల యొక్క బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి, కలెక్టర్ విద్యార్థులకు పుస్తకాలు అందజేత



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**టంగుటూరు మండలం లోని కందులూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన పిటిఎం 3.0 నకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రిడోల బాల వీరాంజనేయ స్వామి,జిల్లా కలెక్టర్ రాజబాబు విచ్చేసిన పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న పందరబోయిన రవిశంకర్ తమ తేజ పౌండేషన్ తరపున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్మెంట్ కోర్స్ కొరకు తన తేజ ఫౌండేషన్ తరపున పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ కోర్సు బుక్స్ ను మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదగా విద్యార్థులకు బుక్స్ ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న ,సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మణ నాయక్, తాసిల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ ఈశ్వరమ్మ, పెద్దలు దామచర్ల బసవయ్య, ఉప్పలపాటి రామరాజు, జిల్లా డిపిఎం సుభాషిణి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు శ్రవణ్ కుమార్ రవిశంకర్, కృష్ణారెడ్డి భాస్కర్ వెంకటేశ్వర్లు పద్మ వసుంధర విజయలక్ష్మి మాధవి సుందరి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కావ్య



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని 'ఐ లవ్ ఐకాన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిలతో శుక్రవారం కలిసి సందర్శించారు.కావలి పట్టణం నడిబొడ్డున ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ సెంటర్‌ను పరిశీలించారు.గ్యాలరీలో ఏర్పాటు చేసిన దేశభక్తి నాయకుల చిత్రపటాలు, కావలి మాజీ ఎమ్మెల్యేల ఫోటో గ్యాలరీ, అలాగే 100 అడుగుల జాతీయ జెండాను వీక్షించారు. ఐకాన్ సెంటర్ ప్రత్యేకతలను, ఆకర్షణీయంగా రూపొందించిన డిజైన్‌ను ఎమ్మెల్యే ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి సెల్ఫీ దిగారు. "కావలి హృదయంలో అందంగా, దేశభక్తి భావాలకు నాంది పలికే విధంగా ఈ ఐకాన్ సెంటర్ ఏర్పాటు చేయడం నిజంగా అద్భుతం" అని కావలి ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్న ఈ ఐకాన్ సెంటర్ ఉందని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు.

# శ్రీ గాయత్రి డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ,మేరా యువ భారత్నెల్లూరు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు సంయుక్త ఆధ్వర్యంలో కందుకూరులోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం కార్యక్రమ%శీ% శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు,ఆర్. వెంకటేశ్వర్లు(రిటైర్డ్ హెచ్ఎం), శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు,సభ్యులు,కోట వెంకటేశ్వర్లు,కొత్త నరేంద్ర కుమార్ గార్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవాభావం కలిగిఉండాలని,సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే స్వచ్ఛంద సేవకులను గౌరవించడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మనం చేసే సేవ చిన్నదా లేక పెద్దదా అనేది ముఖ్యం కాదు సమాజం మార్పు కోసం చేసే ప్రతి చిన్న సహాయం కూడా ఎంతో విలువైనదని అన్నారు.మరియు ఈ కార్యక్రమం గురించి రవ్వా శ్రీనివాసులు, ఆర్. వెంకటేశ్వర్లు,పి.గీతా శ్రీనివాసరావు,కోట వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ ఎవరైతే తమ సొంత లాభం చూసుకోకుండా ఇతరుల కోసం లేదా సమాజం కోసం తమ సమయాన్ని మరియు శక్తిని వెచ్చించి సేవ చేసే వాళ్లే స్వచ్ఛంద సేవకులు అని,మీరు కూడా ఏదో ఒక రూపంలో సమాజానికి సేవ చేయాలని కోరుకుంటూ ప్రపంచ స్వచ్ఛంద దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,నిర్వహించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం నేతలు, ఆందోళన కారుల ముందస్తు అరెస్టులు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి గుడ్లూరు, మండలం లోని చేవూరులో బీపీసీల్ కంపెనీ ఏర్పాటు కు రైతుల వద్దనుండి భూసేకరణ చేసేందుకు నెల్లూరుజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొని గ్రామ సభ జరిపి ప్రజాభిప్రాయ చేశారు .గ్రామ సభలో రైతుల తరపున పాల్గొని బలవంతపు భూసేకరణకు వ్యతిరేకిస్తారని నెపంతో సిపిఎం నేతలను, ఆందోళనకారులను గురువారం రాత్రి, తెల్లవారుజామున కందుకూరు, గుడ్లూరు మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.చెవూరు లో గ్రామసభ ముగిసే వరకు ఉలవపాడు పోలీస్ స్టేషన్ లో సిపిఎం నేతలను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు తమ కష్టడి లోనే ఉంచారు. చేవూరులో ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా రైతుల వద్ద బలవంతంగా భూ సేకరణ చేయటాన్ని సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు వ్యతిరేకించారు. పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయటానికి ఖండించారు.

పోలీసులు ముందస్తు అరెస్టు

జీవీబీ కుమార్ సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి

తెల్లవారుజామున 4:30 కు కందుకూరు లో అరెస్ట్ చేశారు

ఎస్.ఏ.గౌస్ భాషా, కార్యదర్శి.

సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ.

తెల్లవారు జామున 5 గంటలకు కందుకూరు లో అరెస్ట్ అయ్యారు

జీ. వెంకటేశ్వర్లు, కన్వీనర్

సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ.

చేవూరు గ్రామ సభకు వెళ్తున్నారని ఈరోజు మధ్యాహ్నం చెవూరు బైపాస్ లో అరెస్టు చేశారు

ఇరువూరి.ఉపేంద్ర బాబు, చెవూరు.

రాత్రి 12:30 కు చెవూరు లో అరెస్ట్ చేశారు.

గోచిపాతల.జక్రయ్య(చక్రి), చెవూరు.

రాత్రి 12:30 కు చెవూరు లో అరెస్ట్ చేశారు

కాకు.మల్లికార్జున(రావూరు)

రాత్రి 1గంటల రావూరు లో అరెస్ట్ చేశారు

మిరియం.వెంకట్రావు(రావూరు)

రాత్రి 1గంటకు రావూరు లో అరెస్ట్ చేశారు.

# జిల్లాలోని 2600 పాఠశాలలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0..

## జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా



**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** హెచ్ పిసి కార్డుల వల్ల విస్తృత ప్రయోజనాలు కలెక్టర్ హిమాన్ను శుక్ల అన్నారు. పేరెంట్ ,టీచర్ల సమావేశ ముఖ్య ఉద్దేశం పిల్లల యొక్క అవసరాలను తీర్చడంతోపాటు వారి యొక్క పురోగతిని అంచనా వేయడమే ముఖ్య ఉద్దేశం అన్ని చెప్పారు. హెూలిస్టిక్ (ప్రోగ్రెస్ కార్డ్స్) వల్ల పిల్లలు యొక్క అన్ని విధాన ఆక్టివిటీస్ పై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడిందని అన్నారు. మండలం లోని చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో విద్యా బోధన విధానాన్ని నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాల మరియు పుస్తకాల ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులు బయట ఒక రకంగా తోటి స్నేహితులతో ఒక రకంగా ఇంట్లో ఒకరకంగా మసులుకుంటారని దాన్ని తరచూ తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా 17 సంవత్సరాల వయసులో తెలుసుకోవాల్సిన విషయాలన్నీ 10 సంవత్సరాలకే తెలుసుకుంటున్నారని పిల్లలలో చరవాణీ (మొబైల్) ల వినియోగం తగ్గించాలని తద్వారా కళ్లపై శ్రమ పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమందిలో మానసిక బత్తిడికిలోనై మంద బుద్ధి ఏర్పడుతుందని దానిని నివారించాలని ఆయన అన్నారు. నేడు జిల్లాలోనివ 2600 పాఠశాలలు 26 కాలేజీలలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో సుమారుగా 1,77,000 మంది విద్యార్థిని విద్యార్థులు పదివేల మంది దాకా టీచర్లు మరియు ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి తల్లిదండ్రులకు తెలియజేయాలి అన్నారు.ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా శాఖలో సంస్కరణలు చాలా వచ్చాయని రాష్ట్రస్థాయిలో తల్లికి వందనం ద్వారా పిల్లలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అందిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలలో స్థలం ఎక్కువ ఉంటుందని తద్వారా ఆటలాడుకోవడంతోపాటు మానసిక ,శారీరక ధైర్యాన్ని పొందవచ్చు అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం జరిగిందన్నారు. విద్యా సంవత్సరం మొదలవ గానే పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన బట్టలు, బూట్లు అందించడం జరుగుతున్నదని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యమైన బియ్యాన్ని వాడి విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.

సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటప్పయ్య మాట్లాడుతూ మెగా పిటిఎం 3.0 ముఖ్య ఉద్దేశం విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడుట అని గతంలో ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే ఈ ప్రక్రియ నడిచేదని ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. హెూలీ స్టిక్ కార్డుల వలన విద్యార్థుల ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశంఏర్పడుతుందన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పాఠశాలలో 12 గదులు ఉన్నాయని గదులు ల్యాబ్ వరకు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలలో ఆరు నుండి పది వరకు క్లాసులు ఐదు సెక్షన్ల ద్వారా నిర్వహిస్తున్నామని మొత్తం 120 మంది దాకా విద్యార్థులు ఉన్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని 100 శాతం అమలు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిన్న వెంకయ్య, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ సేవలను సమీక్షించిన కమిషనర్





**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా...**గిద్దలూరు పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ రమణబాబు , శుక్రవారం పర్యటించారు. ప్రజలకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను పరిశీలిస్తూ లభిస్తున్న సేవల పై ప్రత్యక్షంగా సమాచారం సేకరించారు.

కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న ఆహార నాణ్యత పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఆహార పరిశుభ్రత, వంటశాల నిర్వహణ సరఫరా విధానాలను కూడా ఖచ్చితంగా తనిఖీ చేసినట్లు తెలిపారు.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా అల్పాహారం మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతాయని కమిషనర్ రమణబాబు , స్పష్టం చేశారు..

# విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడం మనందరి బాధ్యత..

## అంచూరి వెంకట్ రెడ్డి (పామూరు మండలం టిడిపి ఉపాధ్యక్షుడు)







**పామూరు, డిసెంబర్ 5, క్రైం కౌంటర్** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించటం పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల బాధ్యతని పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం పామూరు మండలంలోని గోపాలపురం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయులు మెడబలిమి ముసలయ్య అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామూరు మండలం టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచి వారి ఉన్నత ఆశయాన్ని పొందటానికి మనం అందరం సమైక్యంగా పనిచేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు మేడబలిమి ముసలయ్య కుమారుడు దిలీప్ భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య, బూత్ ఇంచార్జ్ పాలపర్తి రాము, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దేవరాజుగట్టు అనిల్, డీలర్ గంధం హరిబాబు, మాజీ డీలర్ పాలపర్తి మస్తానయ్య, సీనియర్ టిడిపి నాయకులు

# విద్యార్థులు ను పలు రంగాలలో రాణించటమే మన లక్ష్యం..

## దయిండై శంకర్ (దూబగుంట గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షుడు)



**పామూరు, డిసెంబర్ 5, క్రైం కౌంటర్** విద్యార్థులను పలు రంగాలలో రాణించటానికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి పనిచేయడం మన లక్ష్యం అని దూబ గుంట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దయిండే శివ శంకర్ అన్నారు. శుక్రవారం దూబగుంట పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల చదువులను ఇంటికి వచ్చినప్పుడు వారి హెూం వర్క్ లను పరిశీలించి, వారికి తగిన సూచనలు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలుగు శ్రీనివాసులు, వీఆర్వో, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువు దేశ సేవకు ఉపయోగపడాలి.. బి ఎన్ సి, ఆకుపాటి



**పామూరు, డిసెంబర్ 5, క్రైం కౌంటర్** విద్యార్థులు చదువు దేశ సేవకు ఉపయోగపడే ల ఉండాలని పామురు మండలం టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహ చౌదరి (బి ఎన్ సి)రెండో ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. శుక్రవారం పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెగా పేరెంట్స్ డే 3.0 కార్యక్రమం లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లు సమన్వయంతో పనిచేసే విద్యార్థుల్లో మెరుగైన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, ఎంఈఓ కోటిరెడ్డి, కార్యదర్శి ఇర్రి కోటిరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పందిటి హరీష్, తదితరులు పాల్గొన్నారు

---

వినోదమే.. దానినే జీవితంగా తీసుకోకండి. సినిమా నటుడిగానే చెబుతున్నాను. మన కోసం కష్టపడిన అబ్దుల్‌కలాం లాంటి వారి స్ఫూర్తిగా ప్రతి విద్యార్థీ ఎదగాలి. విద్యార్థుల ఆలోచనలు.. ప్రవర్తన.. వ్యక్తిత్వం రేపటి దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. ఆటస్థలాలేవీ..?

అందరూ రియల్ ఎస్టేట్ పిచ్చిలో పడిపోయారు. ఎవరెవరివో స్థలాలు కాజేస్తూ వేల కోట్లు దోచేస్తున్నారు. పూర్వీకుల మాదిరిగా స్థలాలు విద్యా సంస్థల వంటి వాటికి దానం ఇవ్వడం మానేసి.. ఉన్న స్థలాలను లాగేసుకుంటున్నారు. అందువల్ల పిల్లలకు ఆడుకునేందుకు ఆట స్థలాలు ఉండడం లేదు. శారదా స్కూల్‌కు ఆట స్థలం కేటాయించి స్కూలు పిల్లల కోరికను నెరవేర్చాలని అధికారులను ఆదేశించారు. నారావారి పల్లె వెళ్లాను అక్కడ స్కూలుకు గ్రౌండ్ లేదు. నా సొంత ధనంతో స్థలం కొనిచ్చాను. ఇలా అన్ని చోట్లా కొనిచ్చే శక్తి లేదు. ప్రభుత్వంలో ఉన్నాను కాబట్టి ప్రభుత్వపరంగా స్థలం కేటాయించాలి. విద్యార్థులకు ఆట స్థలం ఉండేలా అధికారులు ప్రయత్నం చేయాలి. గంజాయి వంటి మాదకద్రవ్యాలపై పోలీసు శాఖ కఠినంగా ఉండాలి. నగరాల్లో అసలు గంజాయి అనేది విషయం కాదన్నట్టుగా మాట్లాడుతుంటే భయం వేస్తోంది. గత ప్రభుత్వంలో చాలామంది మాదకద్రవ్యాలను పిల్లలకు అలవాటు చేయడానికి చాక్లెట్లు, ఐస్‌క్రీంల రూపంలో సరఫరా చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని టీచర్లు, తల్లిదండ్రులు పీటీఎంలో మాదక ద్రవ్యాలపై చర్చించాలి. దేశ సంపద ఖనిజాలు, నదులు, అడవులు కాదు.. కలల ఖనిజాలతో చేసిన యువతే. వారే మన దేశ భవిష్యత్‌కు నావికులని గుంటూరు శేషేంద్రశర్మ రాశారు. అందరూ సంపాదనపై పడుతున్నారు. రూ.కోటి ఉంటే వేల కోట్లు సంపాదించాలని అనుకుంటున్నారు. స్వయంశక్తి మీద నిలబడిగలిగేలా విద్యార్థులను ముందుకు తీసుకెళ్తేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుం ది. వ్యక్తిత్వ వికాస పాఠాలు చెప్పగలిగితే.. వారిలో నుంచి ఎంతో మంది అద్భుతమైన వ్యక్తులు వస్తారు. 25 కంప్యూటర్లు ఇస్తా..

శారదా స్కూలుకు సొంత నిధులతో లైబ్రరీ అభివృద్ధితో పాటు 25 కంప్యూటర్లు అందజేస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మమేకయ్యారు. తరగతి గదిలో కూర్చుని వారితో ముచ్చటించారు. ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, ఇంటర్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా, కలెక్టర్ కృతికా శుక్లా, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, డీఈవో చంద్రకళ, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌కు అభినందనలు..

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమల్లో పీటీఎం చాలా కీలకమైనది. దీనిని మంత్రి లోకేశ్ ముందుకు తీసుకుపోతున్నారు. ఆయనకు హృదయపూర్వక అభినందనలు. పిల్లలను స్కూలుకు పంపించాం.. వారే చదువుకుంటారని తల్లిదండ్రులు భావిస్తుంటారు. అయితే పిల్లలు స్కూల్లో ఏంచేస్తున్నారు. ఎలా చదువుతున్నారె తెలుసుకోవడం వారి బాధ్యత. అందుకే లోకేశ్ కలుగజేసుకుని.. పీటీఎం నిర్వహిస్తున్నారు. కేరళలో టీచర్, తల్లిదండుల సంఘం చాలా బలంగా ఉంటుంది. అలాంటి వ్యవస్థను అమలు చేయడానికి పీటీఎం దోహదపడుతుంది. ఫీజులు కట్టి స్కూలుకు పంపించడం కాకుండా.. వారెలా ఉంటున్నారో తెలుసుకోవడానికి ఇది దోహదపడుతుంది. దీనివల్ల పిల్లల బలాలు, బలహీనతలేమిటో తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులను దైవంగా భావిస్తాం. ఇది అరుదైన సంస్కృతి. దీనిని గౌరవించుకోవడానికి పీటీఎం చాలా అద్భుతంగా పనిచేస్తుంది.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయం..

షేక్ హాజీ గౌస్ (పామూరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి)



**పామూరు, డిసెంబర్ 5, క్రైం కౌంటర్** విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని అందుకు వారికి అభినందనలు తెలుపుతున్ననీ పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు. శుక్రవారం ఇరువూరు రోడ్డు లో గల ఎంపీపీ ఉర్దూ స్కూల్ లో మెగా పేరెంట్స్ %డ% టీచర్స్ ఆత్మీయ సమావేశం 3.0 లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడమాస్టర్ గౌసున్ని. కోడిగుంపల నాయబ్ రసూల్. సయ్యద్ రషీద్. స్కూల్ చైర్మన్ సంపూర్ణ. గౌసున్ని. సచివాలయ సిబ్బంది. స్కూల్ పిల్లలు. తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మాలకొండరాయుని పాలెం ప్రాథమిక పాఠశాల లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం



**లింగ సముద్రం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** ,మండలంలోనిమాలకొండరాయుని పాలెం ప్రాథమిక పాఠశాల లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వి , శ్రీనివాసులు,పాఠశాల కమిటీ చైర్పర్సన్ జి.మనీషా విద్యార్థుల తల్లిదండ్రులు దాతలు,పూర్వ విద్యార్థులు హాజరయ్యారు .బడి వైపు ఒక అడుగు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేరెంట్స్ అందరితో పాఠశాల స్థితిగతులు విద్యార్థుల యొక్క ప్రగతి నివేదికసలహాలు ,సూచనలను చేశారు .తల్లిదండ్రులు %జూ% హాజరయ్యారు.ప్రధానోపాధ్యాయులు కె.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేటట్లు చేయటము జరుగుతుందన్నారు . సర్పంచి తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు. కే. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో టీచర్, బి.తిరుమల, విట్నెస్ అధికారి ఏ. మాధవరావు, పూర్వవిద్యార్థులు, తల్లి తండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంపెనీ శంకుస్థాపన నాడే నైపుణ్యత శిక్షణ సంస్థకు శంకుస్థాపన జరిగే విధంగా చర్యలు..జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ నెల్లూరు జిల్లాకు రావడం గొప్ప విశేషం అందులో స్థానిక యువతకు తొలి ప్రాధాన్యతనిచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాఅన్నారు.ఉపాధి అవకాశాలు అధిక మోతాదులో కల్పించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు వినియోగం బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు అయ్యే విధంగా చూస్తాం అన్నారు.17 వేల మొక్కలతో పచ్చదనం పెంపొందించేందుకు మహిళ సేవలనుసద్వినియోగం చేసుకోవడం జరుగుతుందనీ చెప్పారు. నియోజకవర్గ%శీ% లోని గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో రూ 1.3 లక్షవేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న బిపిసిఎల్ సంస్థలో స్థానిక యువతకు ముందుగా ఉద్యోగ అవకాశాలనుకల్పించాలని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు బిపిసిఎల్ సంస్థ ప్రతినిధులను కోరారు.చేవూరు గ్రామంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో రామాయపట్నం పోర్ట్ పరిసర ప్రాంతంలో ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరగగా ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు , సబ్ కలెక్టర్ దామెర హిమవంశిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రైతుల తరపున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ కంపెనీ స్థాపించే నాటికే స్థానిక యువతకు నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలను తీసుకోవాలని, పచ్చదనం పెంపొందించేందుకు కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. విద్య, ఉపాధి, ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున సి ఎస్ ఆర్ నిధులతో చేయడంతో పాటు కొన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ అమలు చేయాలని కోరారు. బిపిసిఎల్ సమస్త ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషివలనే కందుకూరు నియోజకవర్గంలో బిపిసిఎల్ సంస్థ ఏర్పాటు కానుందని, దానికి అనుబంధంగా చాలా పరిశ్రమలు రాబోతున్నాయని వీటి ద్వారా కందుకూరు నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గారు తెలిపారు.

యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో ఆనాడు కందుకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిస్తామని చెప్పారని చెప్పిన విధంగా భారీ పరిశ్రమలు తీసుకువచ్చి వేల సంఖ్యలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు.గతంలో కొన్ని కంపెనీలు ఇచ్చిన వాగ్దానాలను మరిచారని అలాకాకుండా బిపిసిఎల్ కంపెనీ ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చేలా చూడాలన్నారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీపీసీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థఅని వారు బ్యాంకుల నుండి ఎటువంటి అప్పులు తీసుకోవలసిన అవసరం లేదన్నారు. లక్ష మూడు వేల కోట్ల రూపాయల సొంత నిధులతో రిఫైనరీ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని విలువ గల ప్రశ్నలు సంధించడంతోపాటు క్రమ పద్ధతిలో వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. సరైన నివేదికన ఆధారంగా రాతపూర్వకంగా అందరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు. బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ మోసపూరితమైనది కాదని ఈ కంపెనీ వల్ల రాబోయే 25 ,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు కంపెనీ ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం ..ప్రిన్సిపల్ కె సజన



**పామూరు , డిసెంబర్ 5 , క్రైం కౌంటర్** స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో షేక్ హర్షద్ ఆర్థిక సహాయంతో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో పదవ తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ అందజేయడం ఎంతో గొప్ప విషయమని ప్రిన్సిపాల్ కే సజన అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి యూత్ అధ్యక్షులు మెంటా నరసింహం మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థ ను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు . స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు బాలల హక్కులపై అవగాహన కల్పించడం వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటడం ,ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం, వంటికార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ని పలువురు అభినందించినారు ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ , (నన్నే) ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆవిష్కర్తలుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు.. వచ్చే ఏడాది సదస్సు



శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. నేను ఊహించిన దానికంటే విద్యావిధానం ఎంతో మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా అంతే ఉత్సాహంగా చదువుల్లో రాణిస్తున్నారు. మట్టిలో మాణిక్యాలకు సరైన మార్గనిర్దేశం చేస్తే ఏదైనా సాధించగలరనే నమ్మకం ఉంది.

పార్వతీపురం, డిసెంబరు 5: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు వచ్చే ఏడాది విద్యార్థి ఆవిష్కర్తల భాగస్వామ్య సదస్సు (స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్ట్నర్‌షిప్ సమిట్- ఎస్ఐపీఎస్)ను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనికి పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానిస్తామని చెప్పారు. పిల్లల ఆలోచనలు బాగుంటే వారి ప్రతిభను గుర్తించి రివార్డులు అందిస్తామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం(పీటీఎం)లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మోడల్ స్కూల్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయన, విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. పిల్లల విద్యా ప్రమాణాలను సీఎం పరిశీలించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కష్టపడి చదివి.. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవడంతో పాటు వారి ఇష్టాలను గౌరవించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రమాణాల స్థాయి పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను లోకేశ్ సీఎంకు వివరించారు.

ఛానల్ ఫాలో అవ్వండి

అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. ఉన్నత విద్య కోసం, విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పేరిట కొత్త పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తాం. ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థుల కలలు, కోరికలను చంపుకోవాల్సిన అవసరం లేదు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లలకు అవసరమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే కాలంలో విద్యావ్యవస్థలో ఎవ్వరూ ఊహించని విధంగా ఫలితాలు వస్తాయి. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలి' అని పిలుపిచ్చారు. గిరిజన ప్రాంతానికి చెందిన అంధ విద్యార్థిని కరుణకుమారి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని అంధ మహిళా క్రికెట్ ప్రపంచకప్‌ను సాధించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆడబిడ్డలను వేధించిన వారికి అదే చివరి రోజవుతుందని హెచ్చరించారు. పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడారంటే..

ఇప్పుడు పిల్లలే ఆస్తి..

ఒకప్పుడు పిల్లలను తల్లిదండ్రులు భారంగా భావించేవారు. కానీ నేడు ఆ పిల్లలే ఆస్తి. పిల్లలే తల్లిదండ్రులకు శ్రీరామరక్షగా నిలుస్తున్నారు. తల్లిదండ్రు లు పిల్లల కోసం కష్టపడతారు. గురువులు విద్యను బోధించడంతో పాటు పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి. విలువలతో కూడిన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో.. సహకరించాలని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును కోరాం. ప్రపంచంలో లెర్నింగ్ విధానాలను అధ్యయనం చేసేందుకు ఉపాధ్యాయులను విదేశాలకు పంపుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి 18 మంది విద్యార్థులకో ఉపాధ్యాయుడు ఉన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో 28మంది విద్యార్థులకు ఒకరే టీచర్''' అని తెలిపారు.టీచర్లను గౌరవిస్తాం..

ఉపాధ్యాయులను గౌరవించే బాధ్యత మాది. పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది. ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తాం. తద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం. ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష కూడా నిర్వహిస్తున్నాం. గత ప్రభుత్వం 45 యాప్‌లు పెట్టింది. టీచర్లకు 24 గంటలూ అదే పని. మేమిప్పుడు ఒకే యాప్ తెచ్చాం. ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశాం.

లోకేశ్ కోసం ఎప్పుడూ స్కూలుకెళ్లలేదు..

లోకేశ్ కోసం నేనెప్పుడూ స్కూలుకు వెళ్లలేదు. నా భార్య వెళ్లేది. అన్నీ ఆవిడే చూసుకునేది. లోకేశ్‌ను రాజకీయాల్లోకి రమ్మని నేనెప్పుడూ బలవంతం చేయలేదు. మంత్రి పదవి ఇచ్చేటప్పుడు కూడా ఏశాఖ కావాలని అడిగితే ఎడ్యుకేషన్ అడిగారు. ఆ శాఖ చాలా కష్టంగా ఉంటుందన్నాను. అయితే తాను ఇష్టపడుతున్నానని, ఆ శాఖ తీసుకుని చరిత్ర సృష్టిస్తానని లోకేశ్ చెప్పారు.. ఆశీర్వదించాను. లోకేశ్‌కు ఒకటే చెబుతున్నా. నీ తల్లి నిన్ను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వరకు తీసుకెళ్లింది. ఇప్పుడీ పిల్లలను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉంది. మూడేళ్లలో దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థ నంబర్ వన్ స్థానంలో ఉంటుందని లోకేశ్ నాకు హామీ ఇచ్చారు. అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతోంది. భవిష్యత్‌లో భారత్ పిల్లలు, యువశక్తి ఎక్కువ ఉండే దేశం అవుతుంది. ఇప్పుడే వారి నాలెడ్జ్ చూశాను. వారి వద్ద నేనే నేర్చుకునే రోజు వస్తుందని అనుకుంటున్నా. పిల్లలను తీర్చిదిద్దితే ప్రపంచాన్నే సాధిస్తారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com